క్లుప్తంగా

మనోవికాస కేంద్రానికి దరఖాస్తుల ఆహ్వానం

చీరాల అర్బన్‌: పట్టణంలోని విఠల్‌నగర్‌లో గల చైతన్య మనోవికాస కేంద్రంలో 2023–24 సంవత్సరానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చైతన్య మనోవికాస కేంద్రం డైరెక్టర్‌ ఎస్‌.వెంకన్నబాబు శుక్రవారం తెలిపారు. మాటలు సరిగారానివారు, మానసిక వైకల్యం, నడకరాని పిల్లలకు ప్రత్యేక శిక్షణ, ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ జిల్లా వారైనా దరఖాస్తు చేసుకోవచ్చని, హాస్టల్‌, డే స్కాలర్‌ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 99591 31715, 94921 27172 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

కుటుంబ సభ్యులకు అండగా వాసవీ క్లబ్‌



చెక్కులు పంపిణీ చేస్తున్న గవర్నర్‌

అద్దంకి: వాసవీ క్లబ్‌ కుటుంబ సభ్యులకు కుటుంబ సురక్ష పథకం ఒక వరమని క్లబ్‌ గవర్నర్‌ ఉమా అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం సురక్ష పథకం కింద రూ.7.5 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌ మాట్లాడుతూ ముందుచూపుతో వాసవి కుటుంబ సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం పేరు నమోదు చేసుకున్న సభ్యుడు మరణిస్తే మిగిలిన కుటుంబ సభ్యులందరికి ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్‌ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా గానాల రామ్మూర్తి వర్ధంతి



రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మార్టూరు: మాజీ ఎమ్మెల్యే రావుబహుదూర్‌ గానాల రామ్మూర్తి 86వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మార్టూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ అనాథ ఆశ్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా అనంతాచారి, కార్యదర్శి ఒంగోలు హరిబాబు, మార్టూరు మండల నాయకులు కొండిపర్తి నాగు, గుంటుపల్లి చందు, ఫణి, వినయ్‌ తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారం



నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ వద్ద అధికారులు

మేదరమెట్ల: లో ఓల్టేజీ సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. మేదరమెట్లలోని పాత గుంటూరు రోడ్డు, మిద్దెలడొంక రోడ్డు, సోమవరప్పాడులో తరచూ విద్యుత్‌ సమస్య ఉందని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆప్రాంతాల్లో కొత్త విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఇకపై విద్యుత్‌ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈఈ మస్తాన్‌రావు శుక్రవారం తెలిపారు. ఈమేరకు ఈఈ గ్రామంలో పర్యటించారు. ఆయన వెంట ఏఈ అనిల్‌, లైన్‌మెన్‌ రాజశేఖరరెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేత లూకయ్య



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

చీరాల రూరల్‌: ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థితికి చేర్చిన పి. లూకయ్య ఉపాధ్యాయ, ఉద్యమ నేతగా కీర్తి పొందారని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి అన్నారు. అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పి. లూకయ్య సంస్మరణ సభను శుక్రవారం రాత్రి స్థానిక ఎన్‌జీవో హోంలో పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ

చీరాల: చీరాలలో శుక్రవారం రాత్రి సమయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోషల్‌ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోగా ఆ విమర్శలు దాడులు చేసుకునే వరకు చేరాయి. దీంతో ఘర్షణలో ఒక కౌన్సిలర్‌కు గాయాలయ్యాయి. గాయాలైన అతడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా అక్కడ సైతం దాడులకు తెగబడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రెండు వర్గాలను చెదరగొట్టారు. క్షతగాత్రుడి వద్ద నుంచి ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేశారు.

తంచన్‌.. పింఛన్‌.. వచ్చేన్‌

తెల్లవారక ముందే ఇంటిముందుకు పింఛన్‌..



ఫొటోలో మంచం మీద కూర్చొని కనిపించే వృద్ధురాలి పేరు ఈమని రత్తమ్మ, ముక్తేశ్వరం గ్రామం. ఈమెకు వచ్చే పింఛన్‌తోనే కాలం వెళ్లదీస్తోంది. గత ప్రభుత్వంలో పింఛన్‌ సొమ్ముకు కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయేది. పంచాయతీ ఆఫీసు దగ్గర రోజంతా నిలబడి పింఛన్‌ తీసుకుని ఇబ్బంది పడేది. సీఎం జగన్‌ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఇంటి వద్దకే తెల్లవారకముందే వలంటీర్‌ ద్వారా పింఛన్‌ అందిస్తున్నాడని సంతోషం వ్యక్తం చేసింది. వృద్ధాప్యంలో కన్నబిడ్డలు తనను పట్టించుకోకపోయినా నా మనవడు జగన్‌ ఇస్తున్న పింఛన్‌ నగదే తనకు ఆధారమైంది.. ఒకటో తేదీనే ఇంటికి వచ్చి రూ.2750 ఇస్తున్నాడని సంతోషం వ్యక్తం చేసింది.



సోమవరప్పాడు సచివాలయం

గతంలో ఎన్నో ఇబ్బందులు..



ఫొటోలోని వృద్ధుడి పేరు బొంతు చంద్రశేఖర్‌, సూరేపల్లి గ్రామంలో నివశిస్తుంటాడు. అనారోగ్యం సరిపడక పోవడంతో గతంలో చాలాసార్లు పింఛన్‌ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఏ అధికారి పట్టించుకోకపోవడంతో బాధపడ్డాడు. గతంలో పింఛన్‌ కోసం కనబడ్డ ప్రతి ఒక్కరికీ దండం పెట్టే వాళ్లం.. నేడు వలంటీర్‌ వచ్చి పింఛన్‌కు దరఖాస్తు చేయించి మంజూరు చేయించారని ఆనందం వ్యక్తం చేశాడు. అనారోగ్యంతో మంచం పట్టిన తనకు వైద్య ఖర్చులకు నెలకు రూ. 5 వేలు పింఛన్‌ ఇస్తున్నారని చెప్పాడు. ఈ సొమ్ముతోనే వైద్యం చేయించుకుంటున్నాను.. ఇలాంటి ముఖ్యమంత్రి చల్లగా ఉండాలని దీవెనలు అందించాడు.

దరఖాస్తు చేసుకున్న వెంటనే..



ఈఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కొండేటి యోహాన్‌, వల్లాపల్లి గ్రామం. ఎనిమిది నెలల క్రితం పక్షవాతంతో కాళ్లు, చేతులు చచ్చుబడి నోటి మాట కూడా స్పష్టత లేదు. హఠాత్తుగా ఇంటి పెద్ద మంచాన పడటంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. వెంటనే వలంటీర్ల సాయంతో ఒంగోలులో పక్షవాతం కింద సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసి దివ్యాంగుడిగా నమోదు చేశారు. దీంతో పింఛన్‌ మూడు వేలు అందుతున్నాయి. భర్త ఇంటికే పరిమితం కావడంతో నెలనెల ఇచ్చే పింఛన్‌ సొమ్ముకు తోడు భార్య ఏసమ్మ కూలీ పనులు చేస్తూ భర్తను పోషిస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న నాభర్తకు వెంటనే పింఛన్‌ మంజూరు చేసిన ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపింది.

- పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు
- గత ప్రభుత్వ హయాంలో నెలకు రూ.61 లక్షలు పంపిణీ
- వైఎస్సార్‌ సీపీ హయాంలో నెలకు రూ. 2.17 కోట్లు ఖర్చు
- ఒకటో తేదీనే తలుపు తట్టి పింఛన్‌
- ఆనందంలో లబ్ధిదారులు

బల్లికురవ: గత ప్రభుత్వంలో పింఛన్‌ అందుకోవాలంటే చెట్లు, పుట్టలు, మిద్దెలు, మేడలు ఎక్కేవాళ్లు. ఒక్కోసారి సర్వర్‌ పనిచేయక కోవడంతో పింఛన్‌ అందక నానా ఇబ్బందులు పడేవారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతులు ఇలా చాలా మంది పంచాయతీ కార్యాలయం వద్ద గంటలు గంటలు వేచి ఉండలేక అవస్థలు పడేవారు. ఒక్కోసారి సొమ్మసిల్లి పడిపోయేవారు. పైగా అధికారులు సమయం అవగానే నిలిపేసేవారు. మరుసటి రోజో లేదా కొన్ని రోజుల తర్వాత పింఛన్‌ ఇచ్చేవారు. ఒకటా రెండా గత ప్రభుత్వంలో బోలెడన్నీ ఇబ్బందులు. కానీ ఈ సమస్యలు నాలుగేళ్లుగా ఎక్కడా వినబడలేదు. దానికి కారణం సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఎన్నో సంస్కరణలు తెచ్చి సంక్షేమ విప్లవం తెచ్చాడు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో దోపిడి చేసి వ్యవస్థను నాశనం చేసింది. నేడు అ తప్పులు పునరావృతం కాకుండా గ్రామ, వార్డు సచివాలయ, వలంటీర్‌ వ్యవస్థ ద్వారా తెల్లవార ముందే ఇంటి తలుపు తట్టి చేతిలో పింఛన్‌ పెట్టి వెళ్తున్నారు. అర్హత ఉంటే చాలు ఏ పథకమైనా ఇంటివద్దకే అందిస్తూ ప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకున్నారు సీఎం జగన్‌.

బల్లికురవ మండలంలో వివిధ రకాల పింఛన్లు..	
వృద్ధాప్య పింఛన్లు	4693
వితంతు పింఛన్లు	1629
దివ్యాంగులు	748
చేనేత పింఛన్లు	12
డప్పు కళాకారులు	142
ఒంటరి మహిళ	117
అనారోగ్య పింఛన్లు	49
అభయహస్తం	39
ట్రాన్స్‌జెండర్‌	1
మొత్తం లబ్ధిదారులు	7430

పింఛనే చాలా కుటుంబాలకు ఆధారం..



ఫొటోలో మంచం మీద నుంచే పింఛన్‌ తీసుకుంటున్న చిన్నారి పేరు కొండవర్డు సాయిబాబు. సోమవరప్పాడు గ్రామం. తల్లిదండ్రులు కోటయ్య, అంజమ్మలు వ్యవసాయ కూలీలు. రెండో కుమారుడు సాయిబాబుకు పుట్టుక నుంచే చేతులు, కాళ్లు, అవయావాలు పనిచెయ్యక మంచానికే పరిమితమై నరకం అనుభవిస్తున్నాడు. దీంతో వైద్యం కోసం డబ్బులు లేక రోజూ బాధపడేవారు. ఇంతలో సీఎం జగన్‌ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దరఖాస్తు చేసుకున్న వెంటనే పింఛన్‌ మంజూరు చేశారు. ప్రతి నెల రూ. 3 వేల పింఛన్‌తో బాగా చూసుకుంటున్నామని తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు.

పథకాలు అందరికీ అందాలన్నదే లక్ష్యం



కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ ఆమంచి

పర్చూరు (చినగంజాం): ప్రభుత్వ సేవలు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యం అని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగనన్న సురక్ష వీడియో కాన్ఫరెన్స్‌ని ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తానన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి సాంకేతిక సమస్యల వల్ల పథకాలు అందని వారికి ఎలాంటి ఫీజు వసూలు చేయకుండా సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మాజీ ఎంపీపీ కోట హరిబాబు, తోకల కృష్ణమోహన్‌, అడపా సుధాకరరెడ్డి, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, ముప్పాళ్ల రాఘవ, కొల్లా శ్రీహరి, రామకృష్ణ, పర్చూరు ఉప సర్పంచ్‌ తులసి రాజా, మల్లా శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, జంగా అనిల్‌ కుమార్‌, ఆకుల హేమంత్‌, దండా చౌదరి, కుక్కపలి నాగేశ్వరరావు, షేక్‌ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.




కారంచేడులో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న జెడ్పీటీసీ, అధికారులు


కారంచేడులో..

కారంచేడు: జగనన్న సురక్ష పథకంతో పేద ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్‌ సమావేశ హాలులో జగనన్న సురక్ష పథకం లాంచింగ్‌ కార్యక్రమాన్ని అధికారులతో కలసి వీక్షించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కోఆపరేటివ్‌ ఆఫీసర్‌ కేవీ రామారావు, తహసీల్దారు ఎస్‌ వెంకటరత్నం, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, సూపరింటెండెంట్‌ లక్ష్మీనారాయణ, మండల జేసీఎస్‌ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీకాంత్‌, కార్యదర్శి అంజయ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు



వృద్ధురాలితో మాట్లాడుతున్న కృష్ణచైతన్య



మాట్లాడుతున్న శాప్‌నెట్‌ చైర్మన్‌ కృష్ణచైతన్య

- గడప గడపలో కృష్ణచైతన్య

బల్లికురవ: సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందాయని రాష్ట్ర శాప్‌నెట్‌ చైర్మన్‌ అద్దంకి వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గ్రామంలో, బలరాం కాలనీలో ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సచివాలయ వలంటీర్ల పనితీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్‌, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, కె రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, గ్రామ సర్పంచ్‌ ధూళిపాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్‌ బండి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ జంద్రాజుపల్లి నాగయ్య, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, పావులూరి చందు, దివ్వె రామాంజనేయులు, టీ. నరేష్‌, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఎంపీడీవో సీహెచ్‌ కృష్ణ, సెక్రటరీ జీ. సీతామహాలక్ష్మి, పీఆర్‌ఏఈ హనుమంతరావు, ఏవో ఎస్‌వీపి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకే ప్రారంభం..

ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుతో సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికాలు అందిస్తుందని రాష్ట్ర శాప్‌నెట్‌ చైర్మన్‌, అద్దంకి వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు గడప గడప నిధులు, మండల నిధులు రూ. 30 లక్షలతో ఎస్సీ, బీసీ కాలనీలో నిర్మించనున్న సైడు కాలువలకు చైతన్య భూమి పూజ చేశారు. ఉపాధ్యక్షురాలు కె. ఆదెమ్మ, సర్పంచ్‌ వీ.అమల, వీ. అంజిరెడ్డి, జీ. వెంకటరామిరెడ్డి, ప్రత్తిపాటి అంకయ్య, తహసీల్దార్‌ కె.రవిబాబు పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థిని

యద్దనపూడి: జవహర్‌ నవోదయ విద్యాలయ 2023–24 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండలంలోని పోలూరు ఎంపీపీఎస్‌ ఉర్దూ పాఠశాలకు చెందిన షేక్‌ ఖదిరున్నీసా ఎంపికైయింది. గురువారం విడుదలైన ఫలితాల్లో మెదటి మెరిట్‌లిస్టులో విద్యార్థి ఎంపిక కావటం విశేషం. ఈ సందర్భంగా ఖదిరున్నీసాను శుక్రవారం ఎంఈవో సుబ్రమణ్యేశ్వరావు, హెచ్‌ఎం సీహెచ్‌ రాజేశ్వరి, ఉపాధ్యాయులు అంజద్‌ఆలీ, సర్పంచ్‌ మహబూబ్‌ సుభాని, విద్యాకమిటీ చైర్మన్‌ పఠాన్‌ సయాబీ, గ్రామస్తులు అభినందించారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్త దానం చేస్తున్న యువకుడు

జే.పంగులూరు: తీవ్ర రక్తహీనత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో ఉన్న యువకుడికి పది మంది యువకులు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. పంగులూరు మండలంలోని రామకూరు గ్రామానికి చెందిన మాచర్ల ప్రసాద్‌, తీవ్ర రక్తహీనత వ్యాధితో చిలకలూరిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన పది మంది యువకులు గుంటుపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో రక్తదానం చేసి ప్రసాద్‌ ప్రాణాలను కాపాడారు. తమ కుటుంబ యజమానికి రక్తదానం చేసి ప్రాణాలు ప్రాణాలు కాపాడిన యువకులకు ప్రసాద్‌ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరికి రామకూరు ట్రస్ట్‌ సభ్యులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. యువకులు తలుచుకుంటే ఏమైనా చేయగలరని గ్రామస్తులు అభినందించారు.

చికిత్స పొందుతూ గొర్రెల కాపరి మృతి

బల్లికురవ: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గొర్రెల కాపరి మృతిచెందాడు. బల్లికురవ ఎస్సై వీ. వేమన వివరాల మేరకు.. ఎస్‌ఎల్‌ గుడిపాడు గ్రామానికి చెందిన గోగుల బ్రహ్మయ్య (42) బుధవారం గ్రామానికి తూర్పువైపునున్న పొలాలకు గొర్రెలను తోలుకెళ్లి సాయంత్రం ఇంటికి వస్తున్నాడు. సంతమాగులూరు అడ్డరోడ్డు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు ఢీకొట్టటంతో తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానికులు ప్రథమ చికిత్సకు నరసరావుపేట వైద్యశాలకు అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసవ గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు కృష్ణప్రసాద్‌ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదుతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం



జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాప్‌నెట్‌ చైర్మన్‌ కృష్ణచైతన్య

- 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రారంభం
- పాల్గొన్న శాప్‌నెట్‌ చైర్మన్‌ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్‌: అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పొరపాటున మిగిలి ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర శాప్‌నెట్‌ చైర్మన్‌ నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్‌ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు మున్సిపల్‌ కమిషనర్‌ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే సీఎం జగన్‌ మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. జూన్‌ 24 నుంచి నెలరోజుల పాటు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. వలంటీర్లు సచివాలయ సిబ్బంది, గృహసారథులు ఇంటింటికి వెళ్లి వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తారన్నారు. అనంతరం ప్రతి మండలంలో రెండు సచివాలయాల్లో క్యాంపులు నిర్వహిస్తారన్నారు. నియోజకవర్గంలో 10 క్యాంపులు ఏర్పాటు చేస్తారన్నారు. క్యాంపులతో పాటు ప్రత్యేకంగా 'జగనన్నకు చెబుతాం'కు కౌంటర్‌ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రతి ఒక్కరిపట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతి సమస్యకు ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ జ్యోతి హనుమంతరావు, మున్సిపల్‌ చైర్మన్‌ ఎల్‌ ఎస్తేరమ్మ, వైస్‌ చైర్మన్‌ పద్మేష్‌, అనంతలక్ష్మీ, తహసీల్దార్‌ జీవీ సుబ్బారెడ్డి, కౌన్సిలర్‌లు, నాయకులు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి శ్రీనివాసరావు, అవిశెన ప్రభాకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ నియామక పత్రాలు పంపిణీ



నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్‌

చీరాల: నియోజకవర్గంలో ఒక అంగన్వాడీ టీచర్‌, ఎనిమిది అంగన్‌వాడీ ఆయా వర్కర్‌ పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లు ఎంపికైన వారికి అందించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఆయన వెంట వేటపాలెం ఎంపీడీవో శర్మ, జిల్లా ఐసీడీఎస్‌ పీడీ ఉమా, అర్బన్‌ ఫైనాన్స్‌ డైరెక్టర్‌ గవిని శ్రీనివాసరావు, కోడూరి ప్రసాద్‌రెడ్డి, పి. అరుణ, లేళ్ల శ్రీధర్‌, గుంటూరు వెంకటసుబ్బారావు, బి.సుబ్బారావు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్‌

చీరాల: నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై శుక్రవారం జిల్లా కలెక్టర్‌ పి.రంజిత్‌ బాషాతో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లు భేటీ అయ్యారు. చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు కలెక్టర్‌తో చర్చించారు.

విద్యాభివృద్ధికి రోటరీ సహకారం

వేటపాలెం: ప్రభుత్వ పాఠశాల్లో విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్‌ ద్వారా సహకారం అందిస్తున్నట్లు చీరాల రోటరీ క్లబ్‌ అడ్మినిస్ట్రేషన్‌ డైరెక్టర్‌ పోలుదాసు రామకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామాపురం గ్రామ పంచాయతీ పూలవారిపాలెం లోగల మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాల్లో రోటరీ క్లబ్‌ ఆధ్వర్యంలో రూ.13 వేలతో వాటర్‌ పైప్‌ లైన్‌, ట్యూబ్‌ లైట్లు, ఫ్యాన్‌ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ, డాక్టర బాబూరావు, సుభాషిణి, ఎస్వీ స్వామి, దేగల తిరుపతిరావు, చింతా రమేష్‌, గొడవర్తి సుధాకర్‌ పాల్గొన్నారు.